# ప్రగతి మెరిసే.. పల్లె మురిసే..


రూ.21.50 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం


రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్


రూ.85 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్

**పల్లెలే దేశానికి పట్టు గొమ్మలని అన్న గాంధీజీ మాటల స్ఫూర్తిగా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తోంది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, ఏసీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుతో పల్లెలు కొత్త శోభను సంతరించుకున్నాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సహకారంతో సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో ఈ ఐదేళ్ల కాలంలో రూ.5.31 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులతో గ్రామ రూపురేఖలు మారిపోయాయి.**




- మారిన రెంటపాళ్ళ రూపురేఖలు
- రూ.5.31 కోట్లతో అభివృద్ధి పనులు
- గ్రామంలో మెరుస్తున్న సీసీ రోడ్లు

**సత్తెనపల్లి:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులా పరుగులు పెడుతుంది. గ్రామ సచివాలయం మొదలుకొని వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు అన్ని హంగులతో నూతన భవనాలు నిర్మించడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి మెరుస్తోంది. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో రూ.82.30 లక్షలతో సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఒకే చోట ప్రభుత్వ భవనాలు నిర్మించడంతో ఆ ప్రాంతం ప్రభుత్వ కార్యాలయాల కేంద్రంగా మారింది. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రజల కష్టాలు తీరాయి.

**అభివృద్ధి పనుల వివరాలు...**

- రూ. 40 లక్షలతో గ్రామ సచివాలయ భవన నిర్మాణం
- రూ. 21.50 లక్షలతో రైతు భరోసా కేంద్రం
- రూ. 20.80 లక్షలతో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్
- రూ. 85 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్
- రూ. 4.32 లక్షలతో కచ్చా కాలువల నిర్మాణం
- రూ. 4.15 లక్షలతో సీసీ డ్రైన్స్
- రూ. 3.90 లక్షలతో సిమెంట్ కల్వర్టులు
- రూ.9.72 లక్షలతో ఆర్వో ప్లాంట్ మరమ్మతులు, బోరు, షెడ్ నిర్మాణం
- రూ.1.50 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులు
- రూ.50 లక్షలతో ఎంపీపీ పాఠశాలలో నాడు-నేడు పనులు
- రూ.99 వేలతో గ్రామ పంచాయతీ భవనానికి రంగులు
- రూ.1.10 లక్షలతో ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద కల్వర్టు నిర్మాణం
- రూ.4.53 లక్షలతో గ్రావెల్ రోడ్డు
- రూ.20 లక్షలు గడప గడపకు నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం


రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం

| గ్రామ వివరాలు... | |
|---|---|
| గ్రామం పేరు | రెంటపాళ్ళ |
| గ్రామ విస్తీర్ణం | 74 ఎకరాలు |
| గ్రామంలో కుటుంబాలు | 1,376 |
| గ్రామంలో జనాభా | 5,308 |
| ఓటర్లు | 4,517 |
| సంక్షేమం ద్వారా మొత్తం అందించడం జరిగింది. | రూ.33,95,71,875 |

- రూ.15 లక్షలు ఎమ్మెల్యే గ్రాంట్ నిధులతో ఎన్టీఆర్ కాలనీలో గ్రావెల్ రోడ్డు
- రూ.20 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు
- రూ.90 లక్షలతో జలజీవన్ మిషన్ పనులలో ఇంటింటికీ కొళాయి

### అన్ని వసతులు కల్పించాం...



రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సహకారంతో గ్రామంలో అన్ని వసతులు కల్పించాం. గ్రామంలో రూ.5 కోట్లపై చిలుకు అభివృద్ధి పనులు చేపట్టాం. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ కార్యాలయాలకు కొత్త భవనాలు, జల్‌జీవన్ మిషన్ పనులు, నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నాం. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

– కొర్లకుంట వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ అధ్యక్షుడు

### కొత్త శోభను సంతరించుకుంది...



గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయి. గ్రామంలో ఒకేచోట ప్రభుత్వ భవనాల ఏర్పాటుతో పట్టణ శోభ సంతరించుకుంది. గ్రామ ప్రజలకు కావాల్సిన వసతులను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తున్నాం. గ్రామాభివృద్ధికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పూర్తి సహకారం అందిస్తున్నారు.

– ఏకుల మనీషా, సర్పంచ్, రెంటపాళ్ల

## క్లుప్తంగా

### శివాలయంలో మంత్రి అంబటి ప్రత్యేక పూజలు



**రాజుపాలెం:** మండలంలోని చౌటపాపాయపాలెంలో గల బాలత్రిపురసుందరి పార్వతీ సమేత విశ్వేశ్వరస్వామి దేవాలయంలో శివ కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. ఆయన వెంట మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు లాయర్ సూరిబాబు, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



**అచ్చంపేట:** గత అయిదేళ్లలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న అనేక మంది టీడీపీ, జనసేన నాయకులు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంతకుమారి సమక్షంలో ఆదివారం మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు షేక్ హస్సేన్ తన అనుచరులతో వైఎస్సార్‌సీపీలో చేరారు. వసంతకుమారి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఏ ఒక్కరి సిఫార్సు లేకుండా జరుగుతున్న సంక్షేమాభివృద్ధి పొందిన వారంతా తామంతట తాముగా వచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు. ఎమ్మెల్యే కుటుంబం మొత్తం ప్రజా సేవ చేసేందుకే వచ్చామని, రానున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి శంకరరావును అఖండ మెజార్టీతో గెలిపించమని, నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ జానీ, మాజీ సర్పంచ్ కంబాల వీరబాబు, సొసైటీ అధ్యక్షులు రామిశెట్టి రంగయ్య, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్ష కేంద్రం పరిశీలన



**ముప్పాళ్ళ:** పదవ తరగతి పరీక్షల నిర్వహణకు గాను విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంఈవో శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రంను ఆదివారం ఆయన పరిశీలించారు. ముప్పాళ్ళ పరీక్ష కేంద్రంలో మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ పాఠశాలకు చెందిన మొత్తం 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. 11 మంది ఇన్విజిలేటర్‌లు, ఒక చీఫ్‌తో పాటు, ఒక డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ విధుల్లో ఉంటారన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించటం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అందరూ గమనించాలన్నారు.

### తాగునీటి సమస్యకు చెక్



**రెంటచింతల:** మండల కేంద్రం రెంటచింతలలోని పలు కాలనీలలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ పేర్ల చౌడమ్మ అన్నారు. ఆదివారం గ్రామంలోని ఆంజనేయస్వామి మాన్యం కాలనీలో ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రూ.1.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న బోరు, మోటార్, మినీట్యాంక్‌కు ఆమె ఎంపీడీఓ పెదప్రోలు శంకర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, నాయకులతో కలిసి భూమిపూజ చేసి మాట్లాడారు. గ్రామంలోని పలు కాలనీలలో ఏర్పడిన మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సహకారంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి, పార్టీ నాయకులు పేర్ల ముత్తయ్య, గంజి బాలరెడ్డి తదితరులున్నారు.

### నేటి నుంచి వీర బ్రహ్మేంద్ర స్వామి వేడుకలు

**వినుకొండ(నూజెండ్ల):** నూజెండ్ల మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో గల శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఈ నెల 18 నుంచి 20 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 18న సుప్రభాతం, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, అఖండ ప్రతిష్ఠ తదితర పూజా కార్యక్రమాలు, 19న పంచామృత అభిషేకం, హోమాలు, మంత్రపుష్పం, 20న కలశ తీర్థం, మూలమంత్ర, మండలార్చనలు తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

### ఘనంగా ఆలయ స్వర్ణోత్సవ వేడుకలు



**బొల్లాపల్లి :** మండలంలోని బండ్లమోటు గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయ స్వర్ణోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. కుంభాభిషేకం, పూర్ణప్రతిష్ఠ కార్యక్రమాలను నేత్రానందంగా జరిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు బొల్లా గిరిబాబు, వైస్ ఎంపీపీ బడిపాటి మరియమ్మలు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బండ్లమోటు మైనింగ్ సమయంలో స్వామి వారికి ప్రతి ఏటా ఉత్సవాలు జరిగేవని వారు గుర్తు చేశారు. మైనింగ్ తిరిగి పునఃప్రారంభమై ఈ ప్రాంత వాసులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బత్తి గురవయ్య, ఎం.రాజయ్య, బీమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు


పార్టీలో చేరిన వారితో జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

**నకరికల్లు:** రానున్నది మనందరి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, సంక్షేమ పాలనకు ప్రజల నుంచి విశేష ఆదరణ పెరుగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని చీమలమర్రి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్తలు పలువురు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీకి సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న పత్తిపాటి నాగయ్య, సంతారావు, నేలపాటి దావీదు, నవీన్, సంతమ్మ, గోపి, నాగరాజు తదితరులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాతో మంత్రి అంబటి రాంబాబు సాదరంగా ఆహ్వానం పలికారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలకు ఆకర్షితులై విశేష సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక నాయకులతో కలసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చీమలమర్రి సొసైటీ అధ్యక్షుడు కావేటి రామారావు, ఎంపీటీసీ సభ్యుడు తిరుమలశెట్టి సాంబయ్య, ఉపసర్పంచ్ చిమటా నాగాంజనేయులు, సొసైటీ డైరెక్టర్ ముప్వా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలందరికీ అండగా ఉంటా

**ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**


ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్త మరియదాసు

**అచ్చంపేట:** వైఎస్సార్‌సీపీ కార్యకర్తలందరికీ ఏ కష్టమొచ్చిన ఒక అన్నగా, ఒక తమ్ముడిగా, పెద్ద కొడుకుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. అచ్చంపేటకు చెందిన టీడీపీ బీసీ మడియరాజుల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సంపంగి శ్రీనివాసరావు, కొమిరి వెంకట్రావు, గుంజి మాబు, సుభాని తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టీవీఎస్ మల్లిఖార్జునరావు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సాతర్ల శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**క్రోసూరు:** మండల కేంద్రం క్రోసూరులో ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త చిలకా మరియదాసు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని, ఎవరికి ఏ అవసరమొచ్చినా, తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, చిల్కా రవి, దుగ్గి ఏడుకొండలు, షేక్ షుకుర్ తదితరులున్నారు.


ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న టీడీపీ బీసీ వడియరాజులు

## సమాజానికి మార్గ నిర్దేశకులు జర్నలిస్టులు

**సీపీఐ మండల కార్యదర్శి రంగనాయకులు**

**రెంటచింతల:** సమాజానికి మార్గ నిర్దేశకులు జర్నలిస్టులని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర మరువలేనిదని సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు అన్నారు. ఆదివారం స్థానిక ఎర్రబాలెం కాలనీలోని ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన మండల జర్నలిస్ట్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం జర్నలిస్టులు ఎంతో ఒత్తిడితో పాటు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారన్నారు. అనేక ప్రాంతాలలో జరుగుతున్న ఘటనలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపిస్తూ వారిలో చైతన్యం తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. పరిపాలనలో నాలుగో స్తంభంగా మీడియా వ్యవహరిస్తుందని గుర్తుచేశారు. జర్నలిస్టుల చేతిలోని కలం ఒక గొప్ప ఆయుధమని పేర్కొన్నారు. అనంతరం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పూజల వెంకట్రామయ్య, ప్రధాన కార్యదర్శిగా షేక్ తండా సత్తార్, ఉపాధ్యక్షులుగా కుందురు అంజిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు, కోశాధికారిగా గుండా జనార్ధన్‌రావులతో సీనియర్ పాత్రికేయులు నారాయణం శ్రీనివాసమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు యు.గుర్లింగరాజు, కె.శ్రీరామమూర్తి, షేక్ బాజీ, రహీం, ఎస్.వెంకటేశ్వర్లు, గాలి కోటిరెడ్డి, ఎ.మల్లికార్జునరావు, వెంకటరెడ్డి, పి.సైదారావు, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

- గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ
- పెద్దమెక్కెన గ్రామంలో ముఖ్య నేతలతో సమావేశం


పెద్దమక్కెనలో ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న నిమ్మకాయల రాజనారాయణ, ఉపేష్

**సత్తెనపల్లి:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసి కట్టుగా సమష్టి కృషితో పని చేయాలని గుంటూరు వ్యవసాయ మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ కోరారు. సత్తెనపల్లి మండల పరిధిలోని పెద్దమక్కెన గ్రామంలో పార్టీ ముఖ్య నాయకులతో ఆదివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఓటమి ఖాయమని, దుష్ట చతుష్టయంకు సైతం బుద్ధి చెప్పాలన్నారు. పారదర్శకంగా సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, నియోజకవర్గంలో వేధింపులు లేని పరిపాలన అందించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మనస్పర్థలు పక్కన పెట్టి, లోపాలను సవరించుకొని నాయకులు అందరూ సమన్వయంతో ఎన్నికల్లో పనిచేయాలని సూచించారు. సీనియర్ నాయకులు వద్దుల రామకృష్ణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటప్పా రెడ్డి తదితరులతో మాట్లాడారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉపేష్, క్రియాశీలక నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

## పెదగార్లపాడులో ఉచిత వైద్య శిబిరం

**దాచేపల్లి :** మండలంలోని పెదగార్లపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. కాటూరి మెడికల్ కళాశాల, హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్లు సాధారణ రోగాలతో పాటు కీళ్లు, నరాలు, స్త్రీలకు సంబంధించి పలు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాటూరి మెడికల్ కళాశాల డాక్టర్లు అనూష, అమూల్య, ప్రసాద్, ఆంజనేయులు, జయసుధ, మనీషా, నిర్వాహకులు పాస్టర్ సతీష్‌కుమార్, మందా సాగర్‌బాబు పాల్గొన్నారు.

## కోడ్ కూసింది ... ముసుగు పడింది


పట్టణంలోని నాగన్నకుంట మూలమీద ముసుగులు పడిన విగ్రహాలు


పట్టణంలోని తాలూకా సెంటర్‌లో ...


పట్టణంలోని తారకరామ సాగర్‌లో ముసుగు పడని ఎన్టీ రామారావు భారీ విగ్రహం


వైఎస్సార్ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహానికి ముసుగు వేసిన రెవెన్యూ అధికారులు

**సత్తెనపల్లి:** ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది. దీంతో పట్టణంలో ఉన్న పలువురు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. పట్టణంలోని తాలూకా సెంటర్‌లో గల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య, నాగన్న కుంట సెంటర్ మూల మీద స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ఎన్జీవోహోం సెంటర్‌లోని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, అచ్చంపేట రైల్వే గేట్ సమీపంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, స్వర్గీయ మాజీ సీఎం ఎన్టీ రామారావు, స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాలకు ముసుగులు తొడిగారు. పట్టణంలోని రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగింపజేశారు. కాగా రైల్వే స్టేషన్‌రోడ్‌లోని తారక రామారావు సాగర్‌లో గల స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు భారీ విగ్రహానికి ఎలాంటి ముసుగు వేయలేదు.

**క్రోసూరు:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావటంతో శనివారం నుంచి కోడ్ అమలులోకి వచ్చినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి ప్రకటించటం జరిగింది. అందులో భాగంగా క్రోసూరు మండలంలో రాజకీయ పార్టీల జెండాలు, ఫ్లెక్సీలు తొలగించటం, నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయటం చేపట్టారు. రెవెన్యూ అధికారులు విగ్రహాలకు ముసుగులు వేస్తుండగా, పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు తొలగిస్తున్నారు.

### ప్రమాదపు ప్రయాణం



**పిడుగురాళ్ల:** ప్రమాదం అని తెలుసు... కానీ తప్పని తిప్పలు... రోజువారి కూలీ పనులకు వెళితేనే కుటుంబం జరిగేది... గత్యంతరం లేక ప్రమాదమని తెలిసి కూడా కూలీల ప్రయాణం ప్రమాదపు అంచున కొనసాగుతుంది. పిడుగురాళ్ల పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఆదివారం పొలంలో మిరపకాయలు కోసి మిట్ట మధ్యాహ్నం ట్రాక్టర్ ట్రక్కులో కిక్కిరిసి కుర్చొని ప్రమాదకరంగా ప్రయాణం చేస్తూ గమ్య స్థానాలకు చేరుకుంటున్నారు. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన ఘటనలు తెలినప్పటికీ తప్పని తిప్పలుగా కూలీల ప్రమాణం ప్రమదపు అంచున కొనసాగుతుంది. ప్రమాదాలు జరుగకుండా ప్రజలకు, కూలీలకు సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.